# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- అడిషనల్ కలెక్టర్ శ్యామలా దేవి

**శెనార్తి మీడియా, ఆదిలాబాద్ :**




ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులు చదువు, ఆట లపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని కే ఆర్ కే కాలనీ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని .. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు శృతి కమల్ కిషోర్ తమ కూతురు లక్ష్మి ఆదిత్య జ్ఞాపకార్థం పిల్లలకు 200 ప్లేట్లను అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి చేతుల మీదుగా పంపిణి చేశారు. అదే విధంగా పాఠశాలకు 2 బెంచీలు కుర్చీలు ఫర్నిచర్ అందచేసిన జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సిములు ను సైతం అభినందించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాల లోనే చదివి ఈ స్థాయికి వచ్చానన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. బడి బాట కార్యక్రమం లో ఇంటింటికి వెళ్లి 100మంది విద్యార్థులను బడిలో చేర్పించిన పాఠశాల ఉపాధ్యాయుల అంకితభావాన్ని ప్రసంశించారు.. ఆదే విధంగా తమ సొంత డబ్బులు జమ చేసి పాఠశాల అభివృద్ధి కొరకు తోడ్పాటు అందిస్తున్న ఉపాధ్యాయుల కృషిని ఈ సందర్భంగా అభినందించారు.కాగా పాఠశాల లో నెలకొన్న సమస్యలను ప్రధానోపాధ్యాయుడు నర్రా నవీన్ యాదవ్ అడిషనల్ కలెక్టర్ కు విన్నవించగా...ఈ మేరకు వారు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ మేరకు హామీ ఇచ్చారు.. అనంతరం ఇది వరకు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా పని చేసి ప్రమోషన్ మీద బదిలీ వెళ్లిన షేక్ అలీ ని ఘనంగా సన్మానించారు.ఇందులో ఎం ఈ ఓ సోమయ్య , ప్రధానోపాధ్యాయులు నర్రా నవీన్ యాదవ్, ఉపాధ్యాయులు షేక్ అలీ ,శ్రీరామ్,నీలమ్మ, సునీత శృతి,శ్రావణి, యాసమీన్, కిరణ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





## బొగ్గు ఉత్పత్తి తగ్గుదల

**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

ఆగస్టు నెలలో నిర్దేశించిన లక్ష్యంలో 36 శాతం మాత్రమే బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా సింగరేణి ఇంచార్జి జీఎం విజయ ప్రసాద్ తెలిపారు. సోమవారం జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల వర్షాల ప్రభావంతో బొగ్గు ఉత్పత్తి గణనీయంగా తగ్గిందని చెప్పారు. భూగర్భ గనుల్లో కార్మికుల గైర్హాజరు కారణంగా ఉత్పత్తి లక్ష్యాలు దెబ్బతింటున్నాయని, ఈ సమస్యపై యూనియన్ నాయకులతో చర్చించి గైర్హాజరు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకుల సహకారంతో భూగర్భ గనుల్లో పూర్తి స్థాయి బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఇంచార్జి పర్సనల్ మేనేజర్ ఎం.డి. ఆసిఫ్, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, సీనియర్ పిఓ శంకర్ పాల్గొన్నారు.

## బీబీపై గణేశున్నీ దర్శించుకున్న మాజీమంత్రి



**శెనార్తి మీడియా, తలమడుగు :**

ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని మాజీమంత్రి జోగు రామన్న అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని బ్లూ భీమ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడిని సోమవారం రోజు మాజీ మంత్రి జోగు రామన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు బిఆర్ఎస్ జిల్లా నాయకులు కాటిపెల్లి వసంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకల రవికాంత్ యాదవ్ లను యూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లూ భీమ్ యూత్ రూపేష్, అశోక్ ,సందీప్, జైపాల్, వినోద్, ఉపేందర్, స్వామి తదితరులున్నారు.



# కుంకుమపూజలు, అన్నదానాలు

**శెనార్తి మీడియా, శంకరపట్నం :**

శంకరపట్నం మండల పరిధిలోని కన్నాపూర్, కాచాపూర్, కరీంపేటతో పాటు పలు గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేసి వినాయక భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. గ్రామాల వారీగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి, కుటుంబ సుఖశాంతుల కోసం ప్రార్థనలు చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.









## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**శెనార్తి మీడియా, తలమడుగు :**

మండల కేంద్రానికి చెందిన దాసరి మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని సోమవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న పరామర్శించారు.. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.. మృతికి సంబంధించిన వివరాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తోట వెంకటేష్, నాయకులు కాటిపెల్లి వసంత్ రెడ్డి, పిడుగు అభిరామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవికాంత్ యాదవ్, అసం రవి, నేతుల గంగన్న, సుదర్శన్ రెడ్డి, ఎలుగు చంటి, గంగాధర్, తదితరులు ఉన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ



**శెనార్తి మీడియా, మంచిర్యాల :**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పోచమ్మ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను డీసీపీ భాస్కర్, సబ్ కలెక్టర్ మనోజ్ పరిశీలించారు. ఈ నెల 5వ తేదీన నవరాత్రి ఉత్సవాలు ముగియనున్న నేపథ్యంలో నిమజ్జనోత్సవం ప్రశాంత వాతావరణంలో జరగడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మున్సిపల్ అధికారులు తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, భారీకేడ్లు, విద్యుత్ దీపాలు, గజ ఈతగాళ్లను చెరువు వద్ద అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, ఇతర అధికారులు ఉన్నారు.

## కొనసాగుతున్న నిరీక్షణ.. అంతులేని ఆవేదన



**శెనార్తి మీడియా, శంకరపట్నం:** శంకరపట్నం మండలం మెట్టుపల్లి, ముత్తారం గ్రామాల్లో సోమవారం యూరియా కోసం రైతులు బారులు తీరారు. మెట్టుపల్లి సహకార సంఘం గోదాంకు 280 బస్తాల యూరియా, ముత్తారం ఆగ్రోస్ కేంద్రానికి 230 బస్తాల యూరియా లారీలలో దిగుమతి చేశారు.యూరియా వచ్చిందని సమాచారం తెలిసిన రైతులు వర్షంలోనూ గొడుగులు పట్టుకొని మెట్టుపల్లిలో బారులు తీశారు. ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు అందజేయడంతో సిబ్బంది టోకెన్లు జారీ చేశారు. అధిక సంఖ్యలో రైతులు బారులు తీరడంతో మెట్టుపల్లి, ముత్తారం కేంద్రాల్లో ఒక్కో రైతుకు ఒక్కో బస్తా యూరియానే పంపిణీ చేశారు.మెట్టుపల్లిలో పోలీసుల సమక్షంలో పంపిణీ జరగగా, ముత్తారంలో తోపులాట చోటుచేసుకుంది.